# నిద్రితనగరం

కవితలు



డాక్టర్ వైదేహీ శశిధర్

# నిద్రితనగరం

(కవితా సంకలనం)



డాక్టర్ వైదేహి శశిధర్

# NIDRITA NAGARAM

A Collection of Poems

Dr. Vaidehi Sasidhar

*First Edition*
April 2009

Copies : 1000

Cover Photograph :
T. Srinivasa Reddy

*Cover Design :*
A. GIRIDHAR

© With Author

**Dr. Vaidehi Sasidhar**
1, Equinox Lane, Freehold
NewJersey, USA - 07728

**C. Subba Rao**
H.No. 118, Kamala Nagar, Vanastalipuram,
HYDERABAD - 500070, Cell : 9989234505

*For Copies*

**Navodaya Book House**
Kachiguda, Hyderabad

**Mythri Book House**
Jaleel Stree, Arundalpet, Vijayawada - 2

**Mani Book Stall**
Sunday Market, Nellor

*All Branches of* **Visalandhra & Prajasakti**

*D.T.P. & Printed at*
**Sri Sri Printers**
28-10-26/1, opp. Maszid
Arundalpet, Karl Marx Road
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

Rs.: **50**
**$ : 5**

# ఇలా కొన్ని కవితలు....


| | | |
|---|---|---|
| 1 | సహచర్యం | 19 |
| 2 | నిద్రితనగరం | 21 |
| 3 | ఏటి వడ్డున | 22 |
| 4 | నిద్ర | 24 |
| 5 | అమ్మ | 26 |
| 6 | నిశ్శబ్దం నీకూ నాకూ మధ్య | 28 |
| 7 | వేసవి రోజులు | 30 |
| 8 | గుల్మోహర్ | 32 |
| 9 | ప్రవాసంలో వాన | 34 |
| 10 | నువ్వు | 36 |
| 11 | నేరేడు చెట్టు | 37 |
| 12 | వర్షానంతరం | 39 |
| 13 | నేను | 41 |
| 14 | కవిత్వీకరణ | 43 |
| 15 | స్వప్న పేటిక | 45 |
| 16 | నీవు ఊరెళ్ళినపుడు | 47 |
| 17 | అమెరికాలో వసంతం | 49 |
| 18 | ఆలోచనలు | 51 |

| | | |
|---|---|---|
| 19 | వర్షంలో విశాఖ | 52 |
| 20 | ఉగాది | 54 |
| 21 | కానుక | 56 |
| 22 | నిశాగమనం | 57 |
| 23 | మంచులో తడిసిన ఉదయం | 59 |
| 24 | జ్ఞాపకాలు | 61 |
| 25 | ఆగమనం | 63 |
| 26 | వేసవిలో ఓ రోజు | 64 |
| 27 | నీవు లేనప్పుడల్లా | 65 |
| 28 | వృద్ధ | 67 |
| 29 | నా పాటలు | 69 |
| 30 | నిరీక్షణ | 70 |
| 31 | ఓ సాయంత్రం | 71 |
| 32 | జ్ఞాపకాల భోగిమంటలు | 72 |

# నా మాట

"నిద్రితనగరం", నేను వైజాగ్ ఆంధ్రా మెడికల్ కాలేజీలో చదువుకునే రోజులలో వ్రాసిన కవిత. ఓ తెల్లవారుఝామున రెండు గంటలకు నిశ్శబ్దంగా, దాదాపు నిర్మానుష్యంగా ఉన్న మా హాస్టల్ కారిడార్‌లో పేము కుర్చీలో కూర్చుని దాదాపు పదిహేనొందల పేజీల పాథాలజీ టెక్స్ట్‌బుక్‌ను వళ్ళో పెట్టుకుని నిద్రకళ్ళతో పరీక్షలకి ప్రిపేరవటం నాకింకా గుర్తే. మధ్యలో ఎప్పుడో అలసటతో పుస్తకం మూసి బయటకు చూస్తే " దేవకన్యల తారాహారాలు నేలకు జారాయేమో" నన్నట్లు మెరిసే లైట్ల మధ్య నిద్రిస్తున్న విశాఖ!! అరగంట తర్వాత నా పాథాలజీ నోటుబుక్ చివరి పేజీలలో 'నిద్రితనగరం' కవిత రూపుదిద్దుకుంది. సుమారు రెణ్ణెల్ల తర్వాత శలవుల్లో ఆ కవిత విని మా నాన్నగారు "నీ కవితా సంకలనం పేరు 'నిద్రితనగరం' అని పెట్టాలి తల్లీ" అన్నారు. నిజం చెప్పాలంటే అనేక వత్తిళ్ళలో, సమయాభావంలో కూడా, సంకల్పాన్ని వదలకుండా ఈ సంకలనాన్ని పట్టుదలగా ప్రచురించి, మా అన్నయ్య ప్రోద్బలంతో నాకు కానుకగా ఇచ్చింది కూడా మా నాన్నగారే.

నాకు వచన కవిత్వం మీద ప్రగాఢమైన ఆకర్షణ కలుగటానికీ, నేను అసలు కవిత్వం వ్రాయాలనుకోవటానికీ ప్రేరణ మాత్రమే కాకుండా, నా కవితా ప్రస్థానాన్ని బలీయంగా ప్రభావితం చేసిన వ్యక్తులు ఇద్దరు.

ఒకరు విశిష్టమైన, ఉన్నత స్థాయి కవిత్వాన్ని వచనకవితల్లో ఎలా వ్రాయవచ్చో, వెన్నెల జలపాతాల్లాంటి తన కవితల ద్వారా చూపించిన శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్.

మరొకరు - సాహిత్యాన్ని, కవిత్వాన్ని గాఢంగా ప్రేమించటం ద్వారా, ఆస్వాదించటం ద్వారా, ఎంత ఆనందకరమైన జీవితానుభవాన్ని పొందగలమో నిరూపించిన మా నాన్నగారు శ్రీ సి.ఎస్.రావు గారు.

తిలక్ 'అమృతం కురిసిన రాత్రి'ని నేను మొదటగా నా ఆరవతరగతిలో చదివాను. అప్పటి నుండీ ఇప్పటివరకూ నాకు అనాయాసంగా గుర్తుండి కంఠవశమైన వచన కవిత్వం శ్రీ తిలక్ దే.

"ఇప్పటికీ మధుమాసంలో
సహకార తరువుల క్రింద పవ్వళించిన వేళ
నా గళాన సౌందర్య మధూళి చిందుతుంది..."
..."అన్నా !
నేను నిర్మించుకున్న ఆశాచంద్రశాలలో
కాలం కరిగి వెన్నెలయింది..."
"మధ్యధరా సముద్రతీర ఖర్జూరతరుచ్ఛాయ మధ్యాహ్నవేళ..."
"కాలవ వడ్డున వంకర తిరిగిన తుమ్మచెట్టు
కొమ్మలోంచి కాలి మసై పోతున్న పశ్చిమ దిశా గగనంలో"

వంటి ఎన్నో కవితా పంక్తులను గొంతెత్తి నాన్నగారు చదువుతుంటే నేను కూడా గొంతు కలపడం ఇంకా గుర్తే. ఇప్పటికీ తిలక్ కవితా పంక్తులను "పునశ్చరణం" చేసికొని ఆనందించని రోజు దాదాపుగా లేదేమో!

వైయక్తికమైన అనుభవాల్ని, అనుభూతి గాఢతను, భావనా సౌకుమార్యాన్ని, వేదనను తన కవితల ద్వారా సార్వత్రిక జీవితానుభూతిగా ట్రాన్స్ఫర్ చేయగలిగిన ఆయన కవితాశక్తికి, ఆ "రసవిద్య"కు నేనిప్పటికీ అబ్బురపడుతుంటాను. ముఖ్యంగా మెటఫర్లను అతి సమ్మోహనకరంగా ఆయన వాడుకున్న తీరు, కవిత్వీకరణ పట్ల నా ఆసక్తిని పెంచినదనటంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు. సాహిత్యం, ముఖ్యంగా, కవిత్వం పట్ల నా ఆలోచనలు రూపుదిద్దుకొనటంలో పరోక్షంగా మా నాన్నగారి ప్రభావం బలీయంగా ఉంది. ఎన్నో సాయంత్రాలు హైస్కూల్ నుంచి వచ్చి హడావుడిగా బాగ్ ఓ మూలకు విసిరి, నేరేడు చెట్టు క్రిందో, యూకలిప్టస్ కొమ్మల క్రిందో, పడక కుర్చీలో సేదతీరే మా నాన్నగారి దగ్గరకు పరుగెత్తి, ఆయనతో కవిత్వం గురించి, కవిత్వంలో స్థాయీభేదాల గురించి, కవిత్వం పట్ల ప్రముఖ కవుల నిబద్ధత, నిజాయితీల గురించి, కవిత్వంలో ఇజాలు, వాదాలు, కవిత్వానుభూతి

గురించి రకరకాలుగ చర్చించుకోవటం, వివిధ వచన పద్య కవితల్ని గొంతెత్తి చదువుకోవటం (భోజనానికి ఆలస్యమవుతుందని మా ఇద్దర్నీ మా అమ్మగారు విసుక్కునేవరకూ) నాకు చాలా ఇష్టమైన జ్ఞాపకాలు. ఇప్పటికీ న్యూజెర్సీకి మా నాన్నగారు వచ్చినప్పుడు నేను ఆఫీస్ / హాస్పిటల్ నుండి ఇంటికి రావటానికి పట్టే అరగంటలోనే ఫోన్ చేసి సాహిత్యచర్చలు జరపటం నాకు చాలా ఇష్టం.

నాకు లీలగా గుర్తున్న నా మొదటి కవిత నాకు పదకొండేళ్ళప్పుడు వ్రాసినది. వైజాగ్‌లో చదువుకుంటున్న రోజులలో తరచుగా వ్రాసినా, వ్రాయాలన్న గాఢమైన స్ఫూర్తి కలిగినప్పుడు, వ్రాయకుండా ఉండలేనప్పుడు మాత్రమే వ్రాయటం కూడా నా అలవాటు. ఈ విశాలమైన సాహిత్యావరణంలో ఏ కవిత్వం ఎంతకాలం నిలబడేదీ కాలమే నిర్ణయిస్తుంది. అయినా, ఈ సాహిత్య ప్రాంగణంలోకి నా తొలి అడుగును సహృదయులైన పాఠకులు ప్రోత్సహిస్తారని నా ఆకాంక్ష.

సుప్రసిద్ధ కవి, రచయిత, సాహితీ విమర్శకులు, భాషాశాస్త్రవేత్త, సమీక్షకులు చేకూరి రామారావు గారు విస్తృతమైన తమ రచనల ద్వారా తెలుగు సాహితీరంగానికి చిరపరిచితులు. న్యూజెర్సీలో మా ఇంట్లో లైబ్రరీలో ఒక అరనిండా "భాషాపరివేషం" నుండి "సాహిత్యకిర్మీరం" దాకా ఆయన పుస్తకాలే! ఆయన పుస్తకాలన్నీ మా నాన్నగారు న్యూజెర్సీలోనే చదివారు. సాహితీవేత్తగా ఆయన మాకు తెలిసినా, ఏ మాత్రం పూర్వపరిచయం లేని మా నాన్నగారు నా కవితా సంకలనానికి ముందుమాట వ్రాయమని కోరగానే, వెంటనే చదివి, ఎంతో ఆనందంగా, సహృదయతతో ఇంత చక్కని ముందుమాట వ్రాయటమే కాకుండా, విడవకుండా కవిత్వరచన కొనసాగించమని నన్ను ప్రోత్సహించిన చేరా మాస్టారుకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

"రవిబాబు మామయ్య"గా చిన్నప్పటినుండి తెలిసిన మా నాన్నగారి చిరకాల మిత్రులు, సహ అధ్యాపకులు, నేను చదువుకున్న కాలేజీకి ఒకప్పటి ప్రిన్సిపల్ అయిన కొత్తపల్లి రవిబాబు గారు నా పరిచయం వ్రాయటం నాకు చాలా సంతోషం. చందమామ నుండి కార్ల్ మార్క్స్ వరకూ వాళ్ళింట్లో లేని పుస్తకాలు లేవేమో. స్కూల్ రోజుల నుండి ఎన్నో పుస్తకాలు వాళ్ళింట్లో నుండి

సాధికారికంగా తీసుకుని చదవడం నాకు గుర్తే. ప్రస్తుతం విజయవాడలో ఉంటూ పబ్లిషర్స్‌కీ, మా నాన్నగారికీ అనుసంధానకర్తగా ఈ పుస్తక ప్రచురణకి ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞతలు.

నేను వ్రాసిన కవితల్ని నాన్నగారు చదువుతుంటే చిరునవ్వుతో వినే అమ్మకి, ఆనందంతో మెరిసేకళ్ళతో అభినందించే మా అన్నయ్యకి, మా చెల్లెలికి ప్రేమపూర్వక కృతజ్ఞతలు.

పరిచయమై సుమారు రెండేళ్లు కూడా నిండకపోయినా తరచుగా నాతో సాహితీ చర్చలు చేస్తూ, నా కవిత్వాన్ని, రచనల్ని పుస్తకరూపంలోకి తీసుకురమ్మని ప్రోత్సహించిన స్నేహశీలి, ప్రముఖ రచయిత్రి, ప్రసిద్ధ బ్లాగరి, 'తూలిక' పత్రిక సంపాదకురాలు నిడదవోలు మాలతిగారికి కృతజ్ఞతలు.

కవితాసంకలనం తీసుకురమ్మని నాకు పదే పదే సున్నితంగా గుర్తు చేసిన సాహితీమిత్రులు విన్నకోట రవిశంకర్, తమ్మినేని యదుకులభూషణ్, స్వామి వెంకటయోగిగార్లకు, తక్కువ వ్యవధిలో ఇంత అందంగా సంకలనాన్ని ముద్రించి అందించిన శ్రీశ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావుగారికి, నా కవితల్ని ప్రసారం చేసిన ఆలిండియా రేడియో, విశాఖపట్నం వారికి, నా కవితల్ని ప్రచురించి ప్రోత్సహించిన 'ఆంధ్రజ్యోతి', 'ఆంధ్రప్రభ', 'తెలుగుజ్యోతి', 'ఈమాట', 'కౌముది', 'సుజనరంజని', 'ప్రజాకళ', 'ప్రాణహిత' పత్రికలకు, ఆయా సంపాదకవర్గాలకు కృతజ్ఞతలు.

దాదాపు **1998** నుంచి వేరు వేరు కంప్యూటర్లపై చెదురు మదురుగా ఉన్న నా కవితల్ని ఓపికగా సేకరించి, కొన్ని కవితల్ని రిట్రీవ్ కూడా చేసి ఈ పుస్తకం రావటానికి తోడ్పడి, అన్ని వేళలా నన్ను ప్రోత్సహించి, సహకరించే నా భర్త శశిధర్‌కు ప్రేమపూర్వక కృతజ్ఞతలు. "కవిత్వం వ్రాసుకోవాలి. అల్లరి చేయొద్దు" అన్న అయిదు నిముషాలవరకూ మాత్రం అల్లరి చేయకుండా బుద్ధిగా ఉండి సహకరించిన చిన్నారులు యామిని, జాహ్నవిలకు ఆశీస్సులు.

**- డాక్టర్ వైదేహి శశిధర్**

# సహచర్యం

పల్చబడుతున్న చీకటి రేకుల్ని
సన్నగా వణికించే ఓ పుష్యమాసపు
తెల్లవారు ఝూమున
నులివెచ్చని నీ సామీప్యాన్ని
నా భుజాల చుట్టూ కప్పుకుని
అనుభవాల నెగళ్ళలో వెలిగే
భోగిమంటలతో
చలికాగుతూ ఉంటాను.
గోరింటపువ్వులా విచ్చుకున్న
ఓ ఫిబ్రవరి సాయంకాలం
మన ఇద్దరి స్వప్నాల్నీ కలబోసి
ఇంత అందమైన ఇంద్రధనుస్సులని
ఇంటి ముంగిట్లో పూయిస్తుందని,
పరిచయం లేని పరిమళంలా
హఠాత్తుగా ఎదురైన ఓ క్షణం
నా కళ్ళల్లో నీ కలల పుప్పొడిని
నీ కంఠంలో నా రాగాల సందడిని

నా కుంచె కొనలలో నీ రంగుల అలజడిని
చప్పుడు కాకుండా సమకూరుస్తుందని
నాకేం తెలుసు?!!!
ఇంత దూరం ఇన్నాళ్ళుగా కలిసి నడుస్తున్నా
ఎప్పుడు నీ అరచేతిలో
అరవిరిసిన మొగ్గలా నా చెయ్యి
పూర్తిగా ఒదిగిపోయిందో,
ఎవరికి వాళ్ళమే ఓపిగ్గా నిర్మించుకున్న
మన వేరు వేరు ప్రపంచాలు
సరిగ్గా ఎప్పుడు సరిహద్దుల్ని
చెరిపేసుకుని ఒద్దికగా ఒక్కటయ్యాయో
ఇదమిద్ధంగా ఎలా చెప్పటం ?!!! ❋

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1481**

* * *